## స్త్రీ పురుషులిద్దరూ ఏలికలుగా వుండాలనేది దేవుని ప్రారంభ నిర్ణయమా?

**Key Term them**
**plural pronouns and plural verbs**

అవును, ఖచ్చితంగా! దేవుడు మొట్టమొదటి స్త్రీ పురుషులను ఆశీర్వదించి వారిని గొప్పచేసి వారకి ఐదు ప్రాముఖ్యమైన ఆజ్ఞలను యిచ్చాడు. ఆదర్శవంతమైన దేవుని పాపరహిత సృష్టిలో, మానవులను ఆశీర్వదించుటలోను వారు ఫలించి భూమిని నిండించి విస్తరించుటలోను ఆయన హృదయము ఎలాంటిదో గ్రహించగలము. మానవులపట్ల దేవుడు పలికిని మొదటి మాటలను గూర్చి ఆలోచిద్దాము (ఆదికాండము 1:28).

> ‘‘దేవుడు వారిని ఆశీర్వదించెను. ఎట్లనగా,
> మీరు ఫలించి అభివృద్ధిపొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోబరుచుకొనుడి.
> సముద్రపు చేపలను ఆకాశపక్షులను భూమిమీద ప్రాకు ప్రతి జీవిని ఏలుడని
> దేవుడు వారితో చెప్పెను’’

### ఈ అజ్ఞ కేవలం పురుషునికి మత్రము కాక స్త్రీ పురుషులకిద్దరికి అని మనకెలా తెలుస్తుంది? (క్రియా పదాలు - సర్వనామాలు)

దేవుడు ఈ సందర్భంలో ఆదేశపూర్వకమైన ఐదు హెబ్రీ పదాలు బహువచనములో వాడాడు గనుక స్త్రీ పురుషులిద్దరూ ఆ ఆజ్ఞలలోను ఆశీర్వాదాలలోను పాలిభాగస్థులై వుండాలనే దేవుని ఉద్దేశము బహు స్పష్టముగా తెలియచున్నది. అంతేగాక ‘వారిని’ ఆశీర్వదించి... ‘వారితో’ మాట్లాడెను అను మాటలలో బహువచనము కనిపించుట గమనించండి. దేవుడు ఆదిలోనే స్త్రీ పురుషులిద్దరి మధ్య శ్రేష్టమైన శక్తివంతమైన భాగస్వామ్యాన్ని ఏర్పాటుచేసాడు.

**దేవుడు క్రియాపదాలను సర్వనామములను బహువచనములో వాడాడు.**

### మొదటి ఐదు ఆజ్ఞలు

ఒకేలా కనిపించే ఈ ఐదు క్రియా పదాలను దేవుడు తనకు ఆపాదించుకోలేదు. ఈ ఆజ్ఞలు మానవులపట్ల దేవునికున్న వ్యూహాత్మక ప్రణాళికను సూచించేవిగా వున్నాయి. దేవుడు ఇద్దరికి కలిపి ఇవి చెప్పాడు గనుక స్త్రీ పురుషులిద్దరు కూడా ఈ ఆజ్ఞలను కలిసి నెరవేర్చవలసినవారై వున్నారు.

1) **పర్హ (ఫలించి)** - దేవుడు మొదటి దంపతులను 'పరస్పర సంతోషమును' అనుభస్తూ, దైవ స్వరూపాన్ని ప్రతిఫలింపచేసే సంతానోత్పత్తిని వృద్ధిచేయమని ఆదేశించాడు. ఈ సంతానోత్పత్తి కేవలం ఒకరిద్వారా సాధ్యపడదని ప్రతి ఒక్కరికి తెలుసు. ఆ విధంగానే సంఘములో కూడా స్త్రీ పురుషులు ఇద్దరూ 'ఆత్మలను సంపాదించుటలోను', ప్రజలను' దేవుని స్వారూప్యములోనికి' తెచ్చుటలోను, ఇతరులను 'శిష్యులనుగా చేయుట'లోను కలిసి పరిచర్య చేయుట దేవుని ఉద్దేశమై వున్నది.

2) **రబ్బ (విస్తరించి)** - ఇది స్త్రీ పురుషులందరూ దేవుని సమృద్ధి జీవాన్ని సమస్త జనులకు బహు త్వరగా అందచేయుటకైన ఆదేశం (పొందుకొనుట కాదు విస్తరింపచేయుట). ఫలించుటలో జీవముగల రూపాలు ఏర్పడుతాయి. ఇది అతి త్వరగా (రబ్బ) చేయవల సినదై కార్యమై వున్నది.

3) **మేల్ (నిండించి)** - అనగా 'పొంగిపొర్లుట' 'సమృద్ధి' 'తిరిగి నింపుట'వంటి అర్థాలున్నాయి. స్త్రీ పురుషులందరూ సమాజములోని ప్రతి స్థలమును తన మహిమతో నింపాలని దేవుడు ఉద్దేశించాడు. విద్య, వ్యాపారము, వినోదము, ప్రభుత్వము, ప్రసార మాధ్యమం, ఆరోగ్యసంరక్షణ మొదలైనవి. మనకున్న గుణలక్షణాలు అనుభవాలు ఈవులతో, మానవ సమాజాన్ని ప్రభావితము చేయవలసినవారమై వున్నాము.

4) **కబాష్ (లోబరుచుకొనుట)** - దీనికి జయించుట లేక లోబరుచుకొనుట అనే అర్థాలు న్నాయి. కబాష్ అంటే వ్యవసాయ భూములను, మొరపెట్టే జంతువులను స్వాధీనపరచు కొనట కాదు. దేవుడు ప్రతి శత్రువుపై విజయాన్ని కోరుచున్నాడు. సాతాను క్రియలను లయపరచుటకు యేసు ఈ లోకానికి వచ్చాడు (1యోహాను 3:8). స్త్రీ పురుషులందరూ కలిసి లోకములోని చీకటిని, ప్రతి గందరగోళమును పారద్రోలి దేవుని వెలుగుతోను సమా ధానముతోను లోకమును నింపవలసినవారై వున్నారు.

5) **రద్హ (ఏలుట)** - తన ప్రజలు సమస్త సృష్టిని ఏలుతూ దానిని సంరక్షించాలని దేవుడు కోరుచున్నాడు. ఈ భూమిని ఏలే అధికారమును స్త్రీ పురుషులలో ఒక్కరికే దేవుడు అనుగ్రహించలేదు. ఆదికాండము మొదటి అధ్యాయంలో దేవుడు వారిని కలిసి ఏలమన్నాడే గాని ఒకరినొకరు ఏలమని చెప్పలేదు. దేవుడు మానవాళికి నాయకత్వమును అనుగ్రహించాడు. వారు దేవుని రాజ్యపాలకులుగా ఆయన రాయభారులుగా ఈ సృష్టిని పరిపాలించవలసినవారై వున్నారు.

**ముగింపు**

దేవుడు స్త్రీ పురులిద్దరిని ఆశీర్వదించి వారికి ఆదేశాలిచ్చాడు. ఆయన కేవలం పురుషునికి మాత్రమే అధికారాన్ని పరిమితం చేయలేదు. ఇద్దదు కూడా గొప్ప ఆధిక్యతలను శ్రేష్టమైన ఆదేశాలను అందుకున్నారు. అయితే దేవుడు వారికిచ్చిన ప్రతి ఆజ్ఞను వక్రీకరించి దేవుని బిడ్డలను నాశనము చేయాలని శత్రువు కుట్ర పన్నాడు. కాబట్టి మనమందరము ఐక్యతకలిగి దేవుని హృదయాభిలాషను నెరవేర్చేవారముగా వుండాలి.

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అద్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?